MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 21-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





# గంధోత్సవంతో గుబాళించిన మతసామరస్యం

2లో

- ఇల్లందులో ఘనంగా 23వ ఉర్సు ఉత్సవాలు
- ఉర్సోత్సవంతో పట్టణ వీధులన్నీ ఆధ్యాత్మికం
- అలరించిన నృత్యాలు, కోలాటలు, గుర్రాల చిందులు



# సమస్యల నిలయంగా శ్రీ రమణ కాలనీ

- మద్యం షాపుతో భయం భయంగా కాలనీవాసులు
- మద్యం షాప్ ఏర్పాటు చేయొద్దంటూ కాలనీవాసుల విజ్ఞప్తి



6లో

# 60 కేజీల కల్తీ నెయ్యి పట్టివేత

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** భద్రాచలంలోని విజయభాస్కర్ థియేటర్ సమీపంలో ఉన్న ఓ లాడ్జిలో 60 కేజీల కల్తీ నెయ్యిని గురువారం భద్రాచలం పట్టణ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులకు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు ఆ లాడ్జీలో తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో ఓ గదిలో ఉన్న భద్రాచలంకు చెందిన మల్లికార్జున్, శ్రీనివాస్, శ్రీకర్ అనే వ్యక్తులు వద్ద ఈ కల్తీ నెయ్యి పట్టుబడింది. దీంతో ఫుడ్ ఇన్స్??పెక్టర్‌కు ఈ విషయమై సమాచారం ఇచ్చి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# కీలక ఖనిజ రంగంలో తెలంగాణ చొరవకు నీతి ఆయోగ్ గుర్తింపు

- సింగరేణి సంస్థకు నీతి ఆయోగ్ జాతీయ కమిటీలో చోటు
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు
- 2,300 మెగావాట్ల థర్మల్, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు రాజస్థాన్ క్యాబినెట్ ఆమోదంపై హర్షం

2లో

# మైనర్ బాలికపై యువకుడు అత్యాచారం

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** మైనర్ బాలుడు మైనర్ బాలికపై హత్యాచారనికి పాల్పడి గర్భవతి గా చిట్యాల మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం నార్కట్ పల్లి మండలము బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన మైనర్ బాలుడు చిట్యాల మండలము ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలికను ఇనిస్టాగ్రామ్ లో పరిచయం చేసుకొని శారీరకంగా అనుభవించాలని బాలికను ప్రేమ పేరుతో వశపరచుకొని తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో ఆమెను బలవంతం చేసి శారీరకంగా కలవడం జరిగింది. ఇటీవల బాలికకు అస్వస్థతకు గురి కావడంతో బాలికతల్లి భువనగిరి రోడ్డులో ఉన్న సాయి తేజ ఆసుపత్రికి తీసుకురాగా రిటైర్డ్ మల్టీపర్పస్ హెల్త్ సూపర్వైజర్ అండాలు తనకు పరిచయం ఉన్న స్కానింగ్ సెంటర్ కు పంపించి స్కానింగ్ రిపోర్ట్ తీసుకురావాలని తెలుపగా ఆ బాలిక తల్లి స్కానింగ్ సెంటర్ కి వెళ్లి పరీక్ష చేయించి రిపోర్ట్స్ తీసుకురాగా రిపోర్ట్స్ చూసిన అండాలు మైనర్ బాలిక మూడు నుండి నాలుగు నెలల గర్భవతి అని చెప్పి 25 వేల రూపాయలు ఇస్తే గర్భం తొలగిస్తానని చెప్పి అదే రోజు మైనర్ బాలికకు ఒక టాబ్లెట్ ఇవ్వడం జరిగింది. ఈ విషయము చిట్యాల ఐసిడిఎస్ అధికారులకు తెలియగా పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించి ఐసిడిఎస్ అధికారులు పోలీసులతో కలిసి అక్కడికి వెళ్లి మైనర్ బాలికను అలాగే అక్కడ మూడవ సంతానం వద్దని ఆపరేషన్ కోసం చిట్యాల మండలానికి సంబంధించిన మహిళను నల్గొండ జిల్లాలోని సఖి సెంటర్ కు తరలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత కొద్ది రోజులుగా రిటైర్డ్ సూపర్వైజర్ అండాలు ఏఎన్ఎమ్ గా అనుభవం ఉండడంతో చిట్యాల పట్టణంలోని ఆస్పత్రి ఏర్పాటు చేసి మూడో సంతానం వద్దని నిర్ధారించుకున్న మహిళలకు, పెళ్లి కాకుండా గర్భందాల్చిన అవివాహితులకు 25 వేల రూపాయల చొప్పున మాట్లాడుకుని అక్రమంగా చట్టవిరుద్ధంగా మాత్రలు ఇవ్వడం, ఆపరేషన్లు చేస్తుందని అనే సమాచారంతో దాడులు నిర్వహించగా ఆపరేషన్ కోసము మహిళలను నల్గొండలోని ఒక స్కానింగ్ సెంటర్ కు పంపి స్కానింగ్ చేసి తిరిగి అండాలు వద్దకు పంపేవారు రిపోర్ట్స్ చూసి కొందరికి టాబ్లెట్ ఇవ్వడం మరి కొందరికి ఆపరేషన్ చేయడం జరుగుతుంది అని తెలిపారు. మెడికల్ యాక్ట్ ప్రకారము స్కానింగ్ సెంటర్ పై విచారణ జరిపి నేరం నిరూపణ అయితే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్ట వ్యతిరేకంగా ఆపరేషన్లు నిర్వహిస్తున్న అండాలపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కైకూరు నాగరాజు తెలిపారు కేసును చేదించిన నల్గొండ డిఎస్పి కే శివరాంరెడ్డి, సీఐ కైగురి నాగరాజు, ఎస్ఐ రవికుమార్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ మధు కానిస్టేబుల్ వెంకన్న వినయ్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అభినందించారు.

# కీలక ఖనిజ రంగంలో తెలంగాణ చొరవకు నీతి ఆయోగ్ గుర్తింపు



**మంచిర్యాల,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఖనిజ రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ కార్యాచరణ ప్రారంభించి మిగిలిన అన్ని రాష్ట్రాల కన్నా ముందున్న నేపథ్యంలో దేశవ్యాప్త గుర్తింపును పొందుతుందని, ఇటీవల నీతి ఆయోగ్ సంస్థ ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి కీలక ఖనిజ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణికి ప్రముఖ స్థానం కల్పించడం దీనికి నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు అన్నారు. ఈనెల 19వ తేదీన నీతి ఆయోగ్ ప్రకటించిన జాతీయ స్థాయి కీలక ఖనిజాల గుర్తింపు, అన్వేషణ కమిటీలో సింగరేణి సంస్థ కు ప్రాధాన్యతనిస్తూ ఆ సంస్థ సీఎండీని సభ్యునిగా పేర్కొంటూ ఆఫీస్ మెమొరాండం విడుదల చేసిన నేపథ్యంలో భట్టి విక్రమార్కమల్లు గురువారం ఈ ప్రకటన చేశారు. దేశ అవసరాలకు కీలకమైన కీలక ఖనిజాల అన్వేషణను తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా పరిగణిస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రోత్సహిస్తూ ముందుకెళ్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇప్పటికే ఆస్ట్రేలియా, రష్యా, ఘనా వంటి దేశాలతో వ్యాపార విస్తరణ అవకాశాలపై చర్చలు జరుపుతున్నామని, కీలక ఖనిజరంగంలో గల అవకాశాలను అధ్యయనం చేయటానికి ఇప్పటికే ఏజెన్సీలను నియమించుకున్నామని తెలిపారు. ఇటీవల కేంద్రం నిర్వహించిన కీలక ఖనిజాల అన్వేషణ వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొని బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు లైసెన్స్ కూడా సాధించిందన్నారు. సింగరేణి ప్రాంతంలోని గుట్టల్లో, ఓపెన్ కాస్ట్ గనుల మట్టిలో, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వెలువడే ఫ్లై యాష్, బాటమ్ యాష్ లో ఉన్న కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను గుర్తించడానికి, వాటిని వాణిజ్యపరంగా ఉత్పత్తి చేయడానికి గల అవకాశాలపై కలిసి పని చేసేందుకు జాతీయస్థాయి సంస్థలైన ఎన్ ఎఫ్ టి డి సి, ఐఎంఎంటీ, జె ఎన్ ఏ ఆర్ డి డి సి వంటి సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. అదే కాకుండా తెలంగాణ ప్రభుత్వ దిశా నిర్దేశంలో సింగరేణి కీలక ఖనిజ రంగంలో అవలంబిస్తున్న విధానాలను ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. ఇటీవల అసోం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా కేంద్ర గనుల శాఖకు రాసిన లేఖలోనూ కీలక ఖనిజాల విషయంలో సింగరేణి మోడల్ ను స్వీకరించాలని ప్రస్తావించడం మన రాష్ట్ర విధానాలకు జాతీయ స్థాయిలో దక్కుతున్న గుర్తింపుగా భావించవచ్చన్నారు. అలాగే గ్రీన్ ఎనర్జీ రంగంలోనూ సింగరేణి విస్తరణ కోసం ఎన్టీపీసీ అనుబంధ సంస్థ అయిన ఎన్జీఇఎల్ సంస్థతో కలిసి పని చేయడానికి కూడా ఒక ఒప్పందం కుదుర్చుకున్నా మన్నారు. 2300 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లకు రాజస్థాన్ క్యాబినెట్ ఆమోదం హర్షణీయ మని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చొరవతో రాజస్థాన్ విద్యుత్ ఉత్పదాన్ నిగమ్ లిమిటెడ్ తో కలిసి సింగరేణి సంస్థ 2300 మెగావాట్ల థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పాదనకు కుదుర్చుకున్న ఒప్పందానికి బుధవారం ఆ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఉభయ రాష్ట్రాలకు మేలు చేసే విధంగా, దేశ విద్యుత్ అవసరాలకు తగిన విధంగా సహకరించేందుకు ఈ మెగా ప్రాజెక్టును సంయుక్తంగా చేపట్టామని, రాజస్థాన్ రాష్ట్ర క్యాబినెట్ అనుమతి లభించింది కాబట్టి రాజస్థాన్ లోని సోలార్ వ్యాలీలో ఏర్పాటు చేయనున్న 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కు కావలసిన స్థలం త్వరగా సమకూరుతుందన్నారు. ఒప్పందంలో భాగంగా మరో ఎనిమిది వందల మెగావాట్ల ప్లాంట్ ను ప్రస్తుత మంచిర్యాల సమీపంలో గల సింగరేణి థర్మల్ విద్యుత్ ప్రాంగణంలో ఏర్పాటు చేయనుందని తెలిపారు. క్యాబినెట్ సమావేశంలో సింగరేణి – రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన నిగం లిమిటెడ్ ఒప్పందానికి అనుమతి ఇచ్చిన రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వానికి తన అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గందోత్సవంతో గుబాళించిన మతసామరస్యం

**ఇల్లందు, నవంబర్ 20, (క్రైమ్ మిర్రర్):** ఉర్సుమహోత్సవంలో ఇల్లందు ప్రాంత మంతా ఆధ్యాత్మికతో పరవశించిపోయింది. వేలాదిగా ఉర్సు మహోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన భక్త జనంతో పట్టణంలోని పురవీధులన్నీ కిక్కిరిసిపోయాయి. 23 ఏళ్లుగా ఇల్లందులో జరుగుతున్న ఉర్సు వేడుకల్లో కుల మతాలకు అతీతంగా వేలాదిగా భక్తులు తరలివచ్చారు. శాంతికి ప్రతి రూపంగా భక్తజనం అంతా తెల్లని వస్త్రాలు ధరించి ఎంతో క్రమశిక్షణతో పట్టణంలోని హసేన్–హుసేన్ నాల్ హైదర్ నుంచి సత్యనారాయణ పురం లోని దర్గాకు పవిత్ర సందళ్, నిషానీలను బగ్గీలతో ఎంతో క్రమశిక్షణతో ఊరేగింపుగా తీసుకువచ్చి సమర్పించారు. సందల్ ఊరేగింపులో భాగంగా భక్తజనం అంతా ఎంతో భక్తిశ్రద్ధలతో అడుగడుగున పవిత్ర జలాలతో స్వాగతం పలికారు. పట్టణం నుండి ప్రారంభమైన ఉర్సే షరీఫ్ ఉత్సవాలు ఆలయ మాలిక్ లు, భక్తులు, అయ్యప్ప మాలదారులు, కోయ నృత్యాలు, గుర్రాల చిందులతో తీసుకొచ్చారు. ఊరే గింపు అనంతరం సత్యనారాయణ పురం దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉర్సుమహోత్సవంలో కులమతాలకతీతంగా జిల్లా నుంచి కాకుండా ఉమ్మడి రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. 23 సంవత్సరాలుగా ఇల్లందులో కొనసాగుతున్న హజరత్ ఖాసీం దుల్హా దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఇల్లందు పట్టణంలోని నెంబర్ 2బస్తీలో వెలసిన హజరత్ ఖాసిం దుల్హా దర్గా షరీఫ్ సంబంధించిన ఉర్సు ఉత్సవం ఎంతో కన్నుల పండుగగా సాగుతుంది. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి తరువాత వచ్చే అమావాస్య రోజున నిర్వహించే ఈ ఉర్సు మహోత్సవం ప్రతి ఏటా భక్తజనం పెరుగుతూ వస్తున్నారు. గతంలో పట్టణానికే పరిమితమైన ఈ ఉర్సు ఉత్సవాలను రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు పోటేత్తుతున్నారు. నమ్మి కొలిచిన వారి కోరికలు తీర్చే విధంగా హాజరత్ నాగుల్ మీరా దర్గా షరీఫ్ విరాజిల్లుతుందని భక్తులు పేర్కొంటున్నారు. ఈ ఉర్సు ఉత్సవాల్లో మతాలకతీతంగా భక్తులు పాల్గొంటూ మతసామరస్యానికి భిన్నత్వంలో ఏకత్వంగా హజరత్ నాగుల్ మీరా ఉర్సు ఉత్సవాలు నిలుస్తున్నాయని భక్తులు పేర్కొంటున్నారు.



# నిబద్ధత కలిగిన నాయకుడు చెరుకు సత్తయ్య గౌడ్

- ఉబ్బు వెంకటయ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య
- వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి



**చౌటుప్పల్.నవంబర్ 20. క్రైమ్ మిర్రర్ :** నిబద్ధత క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు చెరకు సత్తయ్య గౌడ్ అని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి లు తెలిపారు. గురువారం చౌటుప్పల్ పట్టణానికి చెందిన చెరుకు సత్తయ్య గౌడ్ మొదటి వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక రాజీవ్ స్మారక భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెరుకు సత్తయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ నిబద్దత కలిగిన కార్యకర్త అని,వారి కుటుంబం మొత్తం కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవా చేసారని తెలిపారు. అలాంటి నాయకులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, మొగుదల రమేష్ గౌడ్, చింతల సాయిలు, ఊదరి నర్సింహా, మాజీ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం ఏ ఖయ్యూం, నల్ల నరసింహ, మాదని గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టి ఎస్ యు టి ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృతస్థాయి సమావేశం డిసెంబర్ 14 న సాయి గణేష ఫంక్షన్ హాల్,మెయిన్ రోడ్ వలిగొండ నందు నిర్వహిస్తున్నట్లు టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆహ్వాన సంఘం సమావేశంలో ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ ఈ సమావేశములలో ప్రభుత్వ విద్యా రంగము మరియు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఈ సమావేశాల్లో చర్చిస్తామని,వాటి పరిష్కార మార్గాలకు సంబంధించిన భవిష్యత్తు కర్తవ్యాలుగా నిర్ణయించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలునిచ్చారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి బొమ్మగాని ముత్యాలు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ అనిత, ఎన్ వెంకటేశ్వర్లు, కేవెంకటయ్య, అంబటి శ్రీనివాసు, ఈశ్రీనివాస్ రెడ్డి, సైదారెడ్డి, డిసుమీల, ఎల్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకోవడం జరిగింది.చైర్మన్ ఈదుల శ్రీనివాస్ రెడ్డి, ప్రధానకార్యదర్శి, బొమ్మగాని ముత్యాలు కో చైర్మన్స్ఎస్ అనిత, సైదారెడ్డి కోశాధికారి ఎన్, వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుకె, వెంకటయ్య, అంబటిశ్రీనివాస్, సుమీల, క్రిష్ణవేణి మిగిలిన సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుంది



**చౌటుప్పల్.నవంబర్ 20. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామంలో దివిస్ కంపెనీ సహకారంతో ప్రజల త్రాగునీటి అవసరాల కోసం గతంలో రెండు వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేయాగ మొదట 20 లీటర్ల వాటర్ క్యాన్ రెండు రూపాయలుగా ఉండేది. ఈ మధ్యకాలంలో ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 20 లీటర్ల వాటర్ క్యాన్ కు ఐదు రూపాయలు పెంచారు. ఈ విషయాన్ని గ్రామ ప్రజలు నేలపట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలమాకుల నరసింహా కు విన్నవించుకున్నారు. తాను వెంటనే స్పందించి ఈ విషయాన్ని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ దృష్టికి పాలమకుల నరసింహ తీసుకెళ్లారు. పబ్బు రాజు గౌడ్ స్పందిస్తూ చౌటుప్పల్ ఎంపీడీవో సందీప్ కుమార్ కుతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలని తెలిపారు. వెంటనే 20 లీటర్ల వాటర్ క్యాన్ రెండు రూపాయలు చేశారు. ఇట్టి విషయాన్ని గ్రామ ప్రజలు గమనించి సంతోషం వ్యక్తం చేస్తూ పాలమాకుల నరసింహకు, పబ్బు రాజు గౌడ్ కు, అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే నా వంతు సహకారం ఉంటుందని ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యుడు భావండ్లపల్లి రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని, నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్, మాజీ వార్డ్ నెంబర్ పాలమాకుల వెంకటేష్ , చిన్నం శివ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దివంగత నేత పాల్వాయి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

- అస్పత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ మంత్రి దివంగత నేత పాల్వాయి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతి రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా జరుపుకున్నారు..డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,అనంతరం పాల్వాయి గోవర్దన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు..ప్రభుత్వ ఆస్పత్రిలో విద్యాధికారితో కలిసి రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు..గోవర్దన్ రెడ్డి ఆశయాలను సాధిస్తాం అన్నారు... మారగొని అంజయ్య గౌడ్, పాల్వాయి యాదగిరిరెడ్డి,మేకల శ్రీనివాస్ రెడ్డి,ఈద శరత్ బాబు యడవల్లి సురేష్ కుమార్, దుబ్బ రాజశేఖర్, మార్త మోహన్ రెడ్డి జిట్టగోని మల్లేశం,సురిగి లింగస్వామి,రవి,వెంకన్న, వనం లింగయ్య,బోయపర్తి సైదులు,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# చైర్మేన్ కుంభం శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లాలోని మునుగోడు ఫ్యాక్స్ కి ఐఎస్ఓ 9001:2015 అవార్డ్ పొందిన సందర్భంగా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి నీ తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి మునుగోడు మండల నాయకులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొరిటికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మందుల బీరప్ప,మందుల నర్సిహ్మా, అందంకి సుమన్,స్వామి, పాలంచి రాజు ,వల్లూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కురుమ యువచైతన్య సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా - బండ శ్రీకాంత్ కురుమ



**గట్టుప్పల్ నవంబర్ 20(క్రైమ్ మిర్రర్):** కురుమ యువచైతన్య సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా గట్టుప్పల్ మండలంలో తెరట్ పల్లి గ్రామానికి చెందిన బండ శ్రీకాంత్ ను గురువారం హైదరాబాద్ లో జరిగినటువంటి కమిటీ విస్తరణలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం అందజేశారు. ఏ సందర్బంగా బండ శ్రీకాంత్ కురుమ గారు మాట్లాడుతూ కురుమలకు కురుమ కార్పొరేషన్, రాజకీయంగా కురుమల వాటా కోసం, కురుమ కులస్థుల హక్కుల సాధన కోసం, కురుమ కులస్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు... తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా మండల, గ్రామ స్థాయి నాయకులందరి అయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాజీవ్ ట్రస్ట్ చే ఆర్థిక సహాయం అందజేత



**చౌటుప్పల్,నవంబర్ 20, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం గ్రామం రెండు వార్డులో గురువారం రాజీవ్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో సుర్వి రాధ కుటుంబానికి 15,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని రాజీవ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఖయ్యూం, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సూర్య నరసింహ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులను ఎల్లప్పుడు రాజీవ్ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు అందిస్తూ ఆదుకోవడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఖయ్యూం, ఆర్గనైజేషన్ సెక్రటరీ నల్ల నరసింహ, చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ,ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ మందారి మార్క్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనకొండ బాలయ్య, సుక్క నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

- తాసిల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

**కూకట్ పల్లి, నవంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజలలోకి తీసుకెళ్లాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. గురువారం కూకట్ పల్లి తహసిల్దార్ కార్యాలయం లో నియోజకవర్గంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ నేరుగా చెక్కులు అందజేసి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏదైనా జరిగితే అక్కడ ప్రోటోకాల్ ప్రకారం ఉన్న ముఖ్య అధికారి ప్రభుత్వం, ఆ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ప్రతినిధులు, తదితర శాఖల మంత్రుల ఫోటోలు, అలాగే ఆ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు తెలియజేస్తూ ఒక బ్యానర్ రూపం ప్రదర్శిస్తూ సదరు కార్యక్రమాన్ని నిర్వహించే బాధ్యత అధికారుల పైన ఉందని, అది రాజ్యాంగ పరమైన సూచిక అని అన్నారు. ఈ కార్యక్రమం లో నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, ప్రవీణ్, కృష్ణ రాజ్పుత్, అరవింద్ రెడ్డి, అప్పారావు, రంగస్వామి, జమీర్, రాజు, శివ చౌదరి, సంధ్య రజిత తదితరులు పాల్గొన్నారు.



# తెరకెక్కనున్న పద్మశ్రీ వనజీవి రామయ్య జీవిత చరిత్ర

- రేపు ఖమ్మంలో షూటింగ్ ప్రారంభం
- ఖమ్మం జిల్లా వాసి బల్లేపల్లి మోహన్ సహకారంతో చిత్రరూపం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** కోటి మొక్కలు నాటి పద్మశ్రీ అవార్డు పొందిన వనజీవి రామయ్యగా ప్రసిద్ధుడైన రెడ్డిపల్లి గ్రామానికి చెందిన దరిపల్లి రామయ్య పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో ఆయనదో ప్రత్యేక శైలి. వృక్షో రక్షతి రక్షితః అన్న నినాదాలు రాసి ఉన్న గుండ్రని ప్లకార్డును తగిలించుకొని బండి పై ఊరూరూ తిరుగుతూ ఆయన చేసిన పర్యావరణ పరిరక్షణ ప్రచారం అందరికీ తెలి సిందే. శుభకార్యాలకు హాజరైన సందర్భాల్లో మొక్కలను బహుమతులుగా అందించేవారు. వివిధ చెట్ల నుంచి గింజలను సేకరించి అటవీప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో చల్లడం ఆయనకు అలవాటు. అలాంటి రామయ్య 2025 ఏప్రిల్లో ప్రకృతి ఒడిలో ఒదిగిపోయారు. తన తుది శ్వాస వరకు పర్యావరణం కోసమే తపించిన వనజీవి చరిత్ర అందరికీ గుర్తుండిపోయేలా ఆయన జీవిత చరిత్ర ఇప్పుడు వెండితెరపైకి ఎక్కిస్తున్నారు ప్రకృతి పరిరక్షణ ఫిలిమ్స్ వారు. ఆయన జీవిత చరిత్రే కథాంశంగా చలన చిత్రాన్ని తీయబోతున్నారు. దీనికి సంబంధించిన వివరాలను చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న వేముగంటి సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్ మా అక్షిత ప్రతినిధి కి తెలిపారు. వివరించారు. లింగంపల్లి చంద్రశేఖర్ నిర్మాతగా నంది అవార్డు గ్రహీత

**రేపు ఖమ్మంలో చిత్ర షూటింగ్ ప్రారంభం**

వేముగంటి దర్శకత్వంలో ప్రముఖ సినీ నటుడు బ్రహ్మాజీ పద్మశ్రీ వనజీవి రామయ్య పాత్రలో నటిస్తున్నారని తెలిపారు. ఈ నెల 21న ఖమ్మం నగ రంలోని బల్లేపల్లిలోని నేచర్ వ్యాలీలో చిత్రీకరణ ప్రారంభమవుతుందని తెలిపారు. కోటి మొక్కలు నాటిన దరిపల్లి రామయ్య జీవిత చరిత్ర భావి తరాలకు తెలియజేసి స్ఫూర్తిని కలిగించాలనే ఉద్దేశ్యంతో ఈ చిత్ర నిర్మాణం చేపట్టామని మొక్కల ప్రేమికుడు ప్రకృతి సహవాసి రామయ్యకు నివాళిగా చిత్రాన్ని సమర్పిస్తున్నామని తెలిపారు. ఖమ్మం నగరం బల్లేపల్లికి చెందిన మోహ న్ వనజీవి రామయ్య చిత్రానికి సంగీతం అందిస్తున్నారన్నారు. ఈ నెల 21, 22, 23 ఖమ్మం పరిసర ప్రాంతాలలో షూటింగ్ పూర్తి చేసిన అనంతరం పూర్తి షూటింగ్ హైదరాబాద్లో చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ పలువురు సీ నియర్ నటులతోపాటు వనజీవి రామయ్యకు సన్నిహితులు కొందరు నటిస్తారని తెలిపారు. అయితే వనజీవి రామయ్యకు జీవితంలో



జరిగిన ప్రధాన సంఘటనలను ఇందులో చూపు తున్నామని ఈ నేపథ్యంలోనే ఇటీవల రామయ్య జీవిత విశేషాలతో తమ ఆధ్వర్యంలో ముద్రించిన పుస్తకాన్ని ఖమ్మంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అందజేశామన్నారు. వనజీవి రామయ్య సేవలను గుర్తించి ప్రశంసిస్తూ 2000 సంవత్సరంలో నాటి ఉమ్మడి ఏపీ సీఎం చంద్రబాబునాయుడు రామయ్యకు మోపెడ్ ని (ద్విచక్ర వాహనాన్ని) బహుమతిగా అందించారు. చాలా ఏళ్లు రామయ్య ఆ మోపెడ్ పై ఊరూరా తిరిగారు. ఇక రామయ్య ఆదర్శ జీవితాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగులో తెలంగాణ ప్రభుత్వం 6 వ తరగతి సాంఘికశాస్త్రంలో పాఠ్యాంశంగా చేర్చాయి. 1995 లో భారత ప్రభుత్వంనుంచి వనసేవా అవార్డు అందుకున్న రామయ్య యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ద్వారా గౌరవ డాక్టరేట్ పొందారు. 2017 సంవత్సరానికి ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డును రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. కోటి మొక్కలు నాటి వన కోటీశ్వరుడిగా ఖమ్మం ఖ్యాతిని ఇనుమడింపజే సిన రామయ్య తన 87వ ఏట ఏప్రిల్ 2025లో ప్రకృతి ఒడిలోకి ఒదిగిపోయారు. ఈ అంశాలను కలగలుపుతూ చిత్రం రూపుదిద్దు కోనుంది. 21న జరిగే ఈ చిత్ర ప్రారంభానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డితోపాటు ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు.

# ఏఐసీసీ కార్యదర్శి జెట్టి కుసుమ్ కుమార్‌కు ఘన సత్కారం



- శుభాకాంక్షలు తెలిపిన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి

**కూకట్‌పల్లి, నవంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కార్యదర్శిగా ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా నియమితులైన సీనియర్ నాయకుడు జెట్టి కుసుమ్ కుమార్‌ను కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల జశ్వంత్ రావు (జీజేఆర్) ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన స్వగృహానికి వెళ్లి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తున్న జెట్టి కుసుమ్ కుమార్‌కు జాతీయ స్థాయి బాధ్యతలు దక్కడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒడిశా రాష్ట్ర ఇన్చార్జిగా ఆయన తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి సంజీవరావు, మాజీ ఉపాధ్యక్షురాలు రేష్మ, నాయకులు రాజేష్ గౌడ్, మాకదూమ్, రామారావు, జాన్, బాబురావు, శ్రీధర్ చారి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరప్రదేశ్ కు చెందిన రిజ్వాన్ ఈనెల 14న అదృశ్యం

**మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్**



**ఎల్బీనగర్ నవంబర్ 20 (క్రైమ్ మిర్రర్):** ఉత్తరప్రదేశ్ కు చెందిన రిజ్వాన్ గత ఏడు సంవత్సరాలుగా వనస్థలిపురం ప్రశాంత్ నగర్ లోని భువి డిజైన్స్ లో మగ్గం వర్క్ చేస్తుంటాడు. ఈనెల 14న ఉత్తరప్రదేశ్లోని తన స్వగ్రామానికి వెళ్తున్నాను అని వనస్థలిపురం నుండి బయలుదేరి వెళ్ళినాడు, ఈనెల 19 వరకు కూడా అతను స్వగ్రామానికి చేరుకోలేదు అని రిజ్వాన్ కుటుంబ సభ్యులు తమ యజమాని కి ఫోన్ చేసి తెలపడంతో వాళ్ల యజమాని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన వనస్థలిపురం ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, ఈ కేసును వనస్థలిపురం సబ్ ఇన్స్పెక్టర్ రవి కి అప్పచెప్పి విచారణ చేపట్టాలని సూచించారు.

# వనస్థలిపురంలో మతిస్థిమితం లేని 70 సంవత్సరాలు వృద్ధురాలు అదృశ్యం

**కోడలు తోటపల్లి లక్ష్మి ఫిర్యాదు తో మిస్సింగ్ కేసు నమోదు చేసిన వనస్థలిపురం పోలీసులు**



**ఎల్బీనగర్ నవంబర్ 20 (క్రైమ్ మిర్రర్):** వనస్థలిపురం పరిధిలోని టీవీ కాలనీ లో మతిస్థిమితం సరిగా లేని తోటపల్లి మల్లమ్మ అనే 70 సంవత్సరాలు గల వృద్ధురాలు తన కోడలు తోటపల్లి లక్ష్మి ఇంటికి వచ్చింది. ఈనెల 19 వ తారీఖున అత్త తోటపల్లి మల్లమ్మను ఇంట్లో ఉంచి, తన కోడలు తోటపల్లి లక్ష్మి పనిమీద బయటికి వెళ్ళింది. తాను పని చూసుకొని మధ్యాహ్నం మూడు గంటల వరకు ఇంటికి చేరుకోగా తన అత్త తోటపల్లి మల్లమ్మ ఇంట్లో కనిపించడం లేదు అని, చుట్టుప్రక్కల ఎంత వెతికిన ఆచూకీ దొరకకపోవడంతో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకొని వనస్థలిపురం ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ రవి ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# సమస్యల పరిష్కారానికై కలెక్టర్ కు వినతి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాలని కోరుతూ గురువారం జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు.. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న రాములు సమావేశం అనంతరం కలెక్టర్కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.



# టిడబ్ల్యూజేఎఫ్ తో బసవపున్నయ్యకు సంబంధం లేదు

**ఫెడరేషన్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు**




**హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)తో బసవపున్నయ్య అనే వ్యక్తికి ఎలాంటి సంబంధం లేదని, సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడినందున ఆయనను ఫెడరేషన్ నుంచి తొలగించడం జరిగిందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. ఈనెల 15న హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో దాదాపు 30 జిల్లాల నుంచి 130 మంది రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిల్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు, సంఘం వ్యవస్థాపక సభ్యులు హాజరయ్యారని, ఈ సమావేశంలో బసవ పున్నయ్యను ఫెడరేషన్ నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదించారని ఆయన తెలిపారు. గురువారం హైదరాబాద్ లోని ఎన్ ఎస్ ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఫెడరేషన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు పద్మనాభ రావులతో కలిసి పలు విషయాలను వెల్లడించారు. గత పదేళ్లుగా సంఘానికి వచ్చిన సభ్యత్వ రుసుము ఎంతో చెప్పకుండా, డైరీ, మ్యాగజిన్ ద్వారా వచ్చిన ఆదాయం లెక్కలు చూపకుండా, జిల్లాల మహాసభలు జరపకుండా అడ్డుకుంటూ సంఘాన్ని విచ్చినం చేస్తున్న బసవ పున్నయ్య ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దుచేసి ఆయనను ఫెడరేషన్ నుండి తొలగించినట్లు తెలిపారు. ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ కు బసవపున్నయ్యకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇటీవల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ఏకగ్రీవ ఆమోదంతో ఏర్పడిన ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ అనుమతి లేకుండా బసవపున్నయ్య గానీ, ఇతరులు గానీ ఫెడరేషన్ పేరుతో ఎలాంటి కార్యక్రమాలు, కార్యకలాపాలు నిర్వహించరాదని అన్నారు. అంతేకాకుండా రాష్ట్ర కమిటీ రద్దయిందని, మళ్ళీ రాష్ట్ర మహాసభ జరిగేంత వరకు రాష్ట్ర కార్యవర్గం ఉండదని, ఎవరికీ ఎలాంటి పదవులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. సంఘం కార్యకలాపాలు అనగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో సభ్యత్వ నమోదు, మహాసభలు, ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర కమిటీ రద్దయినప్పటికీ కొందరు తమ పదవులను ఇంకా వాడుకుంటూ, టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలుస్తుందని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫెడరేషన్ పేరుతో కార్యక్రమాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే బాధ్యతలు రాష్ట్ర కన్వీనింగ్ కమిటీకి అప్పగించడం జరిగిందని, అదే విధంగా ఇటీవల పలు జిల్లాల్లో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, వ్యవస్థాపక సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా మహాసభల్లో ఎన్నికైన జిల్లా కమిటీలన్నీ యధావిధిగా కొనసాగుతాయని రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ప్రకటించిందని మామిడి సోమయ్య తెలిపారు. ఫెడరేషన్ సభ్యులు, ఇతర జర్నలిస్టులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఫెడరేషన్ సంఘానికి ఇంకా తానే ప్రధాన కార్యదర్శినంటూ తిరుగుతున్న బసవపున్నయ్య చెప్పే మాయ మాటలు నమ్మి జర్నలిస్టులు మోసపోవద్దని సూచించారు. ఆయన నిర్వహించే కార్యక్రమాలు కేవలం ఆయన పనిచేస్తున్న నవతెలంగాణ పత్రికకు సంబంధించినవి మాత్రమేనని, ఫెడరేషన్ కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. ఫెడరేషన్ ను కేవలం నవతెలంగాణ పత్రిక జర్నలిస్టులకే పరిమితం చేసి, ఆ పత్రిక ప్లాంట్ యూనియన్ గా మార్చి తన సొంతం చేసుకోవాలని చూస్తున్నారని,ఈ కుట్రలను ఫెడరేషన్ సభ్యులంతా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘం నుంచి బహిష్కరణకు గురైన బసవపున్నయ్య, పిల్లి రాంచందర్ లు రేపు రాష్ట్రవ్యాపితంగా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం చట్టవిరుద్ధమని అన్నారు. కేవలం తమ ఉనికిని చాటుకునేందుకు బసవపున్నయ్య వేరు కుంపటి పెట్టి సంఘాన్ని విచ్చిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఆయన చేస్తున్న కార్యక్రమాలకు గానీ, సమావేశాలకు గానీ టీడబ్ల్యూజేఎఫ్ కు సంబంధం లేదని, సంఘం సభ్యులు ఎవరు కూడా ఆయన సొంత కార్యక్రమాలకు వెళ్ళవద్దని మామిడి సోమయ్య కోరారు.

# హెచ్ఏఎల్ ఓబీసీ సంఘం ఆవిర్భావదినోత్సవ వేడుకల్లో ఎంపీ ఆర్. కృష్ణయ్య

**హెచ్ఏఎల్ ఓబీసీ సంక్షేమ సంఘం 30 ఏళ్ల సమిష్టి కృషి**

**అధ్యక్షుడు రవి ముదిరాజ్ కు ప్రశంసలు వెల్లువ**

**బాలానగర్, నవంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** హెచ్ఏఎల్ (ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 30వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు హెచ్ఏఎల్ ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. దేశంలో ఓబీసీల హక్కులు, రిజర్వేషన్ల అంశంపై డిమాండ్లకు వేదికగా ఈ కార్యక్రమం నిలిచింది. సంఘం అధ్యక్షుడు రవి కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య హాజరై, హెచ్ఏఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి. రామ్మోహన్ రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కీలక డిమాండ్లపై దృష్టి సభనుద్దేశించి ఎంపీ ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సేవలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో (పీఎస్యూ) ఓబీసీలకు 27% రిజర్వేషన్ అమలులోకి వచ్చిన తర్వాత ఓబీసీ సంక్షేమ సంఘాల పాత్ర మరింత కీలకంగ మారిందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం హెచ్ఏఎల్ ఓబీసీ సంఘం చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. అయితే సంఘం నాయకులు కేవలం హెచ్ఏఎల్ ఉద్యోగుల ప్రయోజనాలకే కాకుండా దేశంలోని మొత్తం ఓబీసీ వర్గం సంక్షేమం కోసం పోరాడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మూడు కీలక డిమాండ్లను ప్రస్తావించారు. ఓబీసీలకు అన్యాయం చేస్తోన్న 'క్రీమీలేయర్' నిబంధనను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన తరగతులకు (బీసీ) రిజర్వేషన్లను 42% నికి పెంచాలని, ఈ కార్య సాధనకై అందరూ కలిసికట్టుగా పోరాడాలని కోరారు. ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్ల కోటాను పెంచడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తొలి పీఎస్యూగా హైదరాబాద్లోని హెచ్ఏఎల్ ఏవియానిక్స్ విభాగం నిలిచిందని ఎంపీ కృష్ణయ్య అభినందించారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఓబీసీ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు దాన కర్ణచారి, ఏఐఓబీసీ ఉపాధ్యక్షుడు యు. చిన్నయ్య ముదిరాజ్, యూనియన్ అధ్యక్షుడు వెంకటాద్రి, సలహాదారులు రామచంద్రయ్య, జయేందర్ గౌడ్ సహా పలువురు ముఖ్యులు పాల్గొన్నారు. అలాగే, హెచ్ఏఎల్ ఎస్సీ, ఎస్టీ సంఘాల అధ్యక్షులు రమేష్ బాబు, చుడమణ్, ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ హాజరై సంఘీభావాన్ని తెలిపారు. ఓబీసీ సంఘం కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, అశోక్, భాగ్యలక్ష్మి, కెవి రవికుమార్, క్రాంతి, నాగరాజు, శాంతి, జోగారావు, భూపాల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సదా మీ సేవలో అంటూ టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ అల్లాపూర్‌లో పాదయాత్ర





**కూకట్ పల్లి, నవంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయడానికి ఆదర్శంగా తీర్చిదిద్దడానికి సదా మీ సేవలో ఉంటాను అంటూ టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి మీ సమస్యలు తెలియ జేయండని, పరిష్కార చర్యలు చేపడతాం అని మీ కోసం బండి రమేష్ మీ ముందుకు వస్తున్నానని పేర్కొంటు గురువారం అల్లాపూర్ డివిజన్ లోని సద్దాఫ్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ పలు బస్తిలలో స్థానిక నాయకులతో కలిసి నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు నీరు, పారిశుధ్యం, విద్యుత్, ఏదయిన వేధింపులు, గంజాయి అరికట్టడం, లా అండ్ ఆర్డర్ సమస్యలు, భూకబ్జాలు, వంటి ముఖ్యమైన సేవలలో సమస్యలను పరిష్కరించడానికి పాదయాత్ర చేస్తు ఇంటింటికి తిరుగుతు సమస్యలు తెలుసుకుంటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశ పెట్టిన పలు ప్రజాసంక్షేమ పథకాలను ప్రచారం చేస్తు ప్రజల సంక్షేమ కోసం తెలంగాణ లోని ప్రతి కుటుంబానికి, అన్నివర్గాలకు, లబ్ధిపొందేల సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామన్నారు. కాలనీల్లో సమస్యలు తెలుసుకోవడంతో పాటు, ప్రజల బాధలు వింటూ, తక్షణ పరిష్కార చర్యలు తీసుకుంటానని బండి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, జమీర్, షఫీ, లక్ష్మణ్, మోయిజ్, విట్టల్ రెడ్డి, బర్కతలి, ఇలియాజ్, అడ్డు, సాజన్, ఇస్మాయిల్, ఖాజా, నజీర్, ముస్తఫా, షహేన్నా, మస్తాన్ రెడ్డి, అబ్దుల్లా, కనకయ్య, కాలనీవాసులు, నేతలు, కార్యకర్తలు హాజరై మద్దతు తెలిపారు.

# సమస్యల నిలయంగా శ్రీ రమణ కాలనీ



- మద్యం షాపుతో భయం భయంగా కాలనీవాసులు
- మద్యం షాప్ ఏర్పాటు చేయొద్దంటూ కాలనీవాసుల విజ్ఞప్తి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బాలాపూర్ మండల పరిధిలోని నందనవనం లోని శ్రీరమణ కాలనీలో నెలకొన్న పలు సమస్యలతో కాలనీవాసులతోపాటు ఈ ప్రాంతం గూండ ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా అధికారులు శ్రీ రమణ కాలనీ నందు దృష్టి సారించి సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న వైన్ షాపుతో ప్రతిరోజు సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు దారి మొత్తం వాహనాలతో, మందు బాబులతో నిత్యం కిక్కిరిసిపోతుందని, మందు బాబులు కాలనీలకు వెళ్లే రోడ్ల మీదనే కూర్చొని మద్యం సేవిస్తుండడంతో ప్రక్కనే ఉన్న పలు కాలనీలలో నివసించే ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఈ వైన్ షాపు ప్రక్కనే వినాయకుడు, ఆంజనేయ స్వామి గుడి మరియు ప్రభుత్వ పాఠశాల ఉన్నందున కొత్తగా ఏర్పాటు చేసే వైన్ షాపులను అక్కడ పెట్టకుండా చూడాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులని, పోలీసు అధికారులని శ్రీ రమణ కాలనీవాసులు కోరుతున్నారని, అలాగే శ్రీ రమణ కాలనీలలో ప్రతినిత్యం గంజాయి అమ్మకాలతో మరియు సేవించే వారితో ఉదయం నుంచి మధ్య రాత్రి 12 గంటల వరకు వీరు మత్తులో ఉండి చేసే చేష్టలతో శ్రీ రమణ కాలనీ వాసులు భయభ్రాంతులకు లోనవుతున్నారు. శ్రీ రమణ కాలనీ రోడ్ నెంబర్ 3లో కొత్తగా సిసి రోడ్డుపై ప్రతిరోజు మురుగునీరు పారుతూ దుర్గంధపు వాసనతో పాటు సేకరించిన చెత్త తో వాహనాలను రోడ్లపై పార్కింగ్, పలువురు చెత్త మరియు ప్లాస్టిక్ వస్తువులను సేకరించి గోడౌన్లలో నిల్వతో కాలనీలలో దోమలు ఈగల వల్ల పలు రోగాలతో పిల్లలు, పెద్దలు పలు రకాల వ్యాధులతో సతమతమవుతున్నారని ఇప్పటికైనా శ్రీ రమణ కాలనీలలో ఉండే సమస్యలను పరిష్కరించాలని అధికారులను మరియు ప్రజా ప్రతినిధులను కాలనీవాసులు కోరుతున్నారు.

## పంచాయితీ ఎన్నికల్లో పాత రిజర్వేషన్లను నిరసిస్తూ 21న కలెక్టరేట్ల ముట్టడికి బీసీ జేఏసీ పిలుపు..

- 42% బీసీ రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే.
- రాజ్యాంగ సవరణనే 50 శాతం సీలింగ్ ను అధిగమించడానికి సరైన పరిష్కారం - దాసు సురేశ్, కో చైర్మన్- బీసీ జేఏసీ



**హైదరాబాద్ నవంబర్ 20: (క్రైమ్ మిర్రర్):** పంచాయితీ ఎన్నికల్లో బీసీలకు పాత రిజర్వేషన్లను అమలుపరచాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఈ నెల 21న కలెక్టరేట్ల ముట్టడికి అన్ని జిల్లాల బీసీ నాయకులకు పిలుపునిస్తున్నామని బీసీ జేఏసీ కో చైర్మన్ దాసు సురేశ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు అందజేస్తామన్న కామారెడ్డి హామీని ప్రభుత్వం తుంగలో తొక్కడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.. ఈ నిర్ణయం 3 వేల కోట్ల 15 వ ఆర్థిక సంఘం నిధుల కొసం కాదనీ , కేవలం రాజకీయంగా బీసీలను అణగదొక్కాలనే అగ్రకులాల కుట్రలకు ప్రభుత్వం వంతపాడుతుందని విమర్శించారు.. కొత్త ప్రభుత్వం చేసిన రెండు లక్షల కోట్ల అప్పుకి ఈ మూడువేల కోట్లు నెల వడ్డీ కూడా కాదని దుయ్యబట్టారు.. బీసీల రాజకీయ అవకాశాలను హరిస్తే పార్టీలకు పుట్టగతులుండవున్న విషయాన్ని గత ప్రభుత్వాన్ని చూసైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరవాలని తెలిపారు. బీసీ నాయకులు 21 న కలెక్టరేట్ల ముట్టడిని విజయవంతం చేసి ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునేలా ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## నాంపల్లి కోర్టుకు హాజరైన బిజెపి నాయకులు

**హైదరాబాద్ నవంబర్ 20 :(క్రైమ్ మిర్రర్ ):** బీఆర్ఎస్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారంటూ జిల్లా కేంద్రంలోని ఆర్జాలబావి ధాన్యం కొనుగోలు కేంద్రానికి అప్పటి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సందర్శించిన సందర్భంలో అప్పటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం జిల్లా బిజెపి నాయకులపై కేసులు పెట్టడం జరిగిందని బిజెపి రాష్ట్ర నాయకులు మున్సిపల్ మాజీ మున్సిపల్ లో లీడర్ బండారు ప్రసాద్ తెలిపారు.నాంపల్లి కోర్టు లో 15-11-2021 నుండి నడుస్తున్న కేసులో భాగంగా గురువారం కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలిసి హాజరు కావడం జరిగింది అన్నారు.కౌన్సిలర్లు కంకణాల నాగిరెడ్డి, గుర్రం వెంకటేశ్వర్లు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు వంగూరు రాఖీ,ఐతారాజు సిద్దూ, మేకల అనిల్ కుమార్, దుబ్బాక సాయి కుమార్,నారగోని ప్రశాంత్, రావుల సంతోష్, సూర్యల మీద అక్రమ కేసులు పెట్టడంతో కోర్టుకు హాజరు కావడం జరిగిందని తెలిపారు.రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఎంతటి కేసులకైనా భయపడేది లేదని పేర్కొన్నారు.రైతుల శ్రేయసే బిజెపి లక్ష్యమని అన్నారు.



# షాబాద్ లో బీసీలకు మద్దతుగా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**క్రైమ్ మిర్రర్ షాబాద్:** 42 శాతం బిసి రిజర్వేషన్స్ కల్పించాలని షాబాద్ మండల కేంద్రంలో గత 40 రోజుల నుంచి రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్న బీసీ సంఘాలకు మద్దతుగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు దీక్షలో పాల్గొన్నారు. ముందుగా మహానీయులైన జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసి దీక్షకు మద్దతుగా దీక్షలో పాల్గొనడం జరిగింది.

**ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..**

మొట్టమొదటిసారిగా బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని నేను దీక్షను నిర్వహించినట్లు ఆమె తెలిపారు. బీసీలు ఇలాగే ఐక్యతగా ఉండాలని తెలంగాణ ఉద్యమం లాగా ఉవ్వెత్తున ఎగిసి పెడితే కానీ బీసీలకు రిజర్వేషన్ కల్పించరని ఈ సందర్భంగా తెలిపారు. బీసీ రిజర్వేషన్ రావాలి రాష్ట్ర ప్రభుత్వంలో కాదు పార్లమెంటులో బిల్లును పాస్ చేయాలని బీసీలకు స్థానిక సంస్థలోనే కాకుండా విద్య, ఉద్యోగ అవకాశాలలో కూడా బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధంగా కల్పించే విధంగా చేసేంతవరకు కొట్లాడాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ బీసీలకు రిజర్వేషన్ కల్పించేంతవరకు పెద్ద ఉద్యమాన్ని నిర్వహించాలని ఈ ఉద్యమాన్ని ఢిల్లీలో నిర్వహించాలని బిసి ఉద్యమం కోసం రైలు రోకో, రాస్తారోకో, ఆమరణ నిరాహార దీక్షలు నిర్వహిస్తామని దానికి బీసీలు తప్పకుండా మద్దతు తెలపాలని, బీసీలు ఎమ్మెల్యేలు మంత్రులే కాదు సీఎం కూడా బీసీ అయ్యే విధంగా మనం ఉద్యమించాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. బీసీల కోసం జాగృతి అధ్యక్షురాలుగా నేనెప్పుడూ ముందుంటానని మీ ఐక్యత చూసి నాకు చాలా సంతోషంగా ఉందని ఈ ఐక్యతను ఇలానే కొనసాగించాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, షాబాద్ బీసీ సంఘాల నేతలు జడల రాజేందర్, తమ్మలి రవీందర్,రాపోలు నర్సిములు, మద్దూరి పాండు, మద్దూరి మల్లేష్ రమేష్ యాదవ్, చెందిప్ప జంగయ్య, గుత్తి చెన్నయ్య, శ్రీరంగాపురం శ్రీశైలం, ఇతర బీసీ సంఘం నాయకులు అభిమానులు, పాల్గొన్నారు.

# తుర్కయంజాల్‌లో కాంగ్రెస్ నేత బరితెగింపు



- **ఆలయ భూమిని కబ్జా చేసిన అధికార పార్టీ నేత**
- **బీరప్ప ఆలయ రోడ్డు కబ్జా చేసిన కొత్తకుర్మ శివకుమార్**
- **ఆందోళనకు దిగిన కురుమసంఘం నేతలు**

**తుర్కయంజాల్, నవంబర్ 20:** తుర్కయంజాల్‌లో అధికార పార్టీ నేతల అవినీతి ఆగడాలకు అంతులేకుండా పోయింది. ఆలయ భూములను కబ్జా చేసి, లాభాలను దండుకునే స్థాయికి హస్తం పార్టీ నేతల చేష్టలు చేరాయి. అవినీతికి కాదేది అనర్హం అనే రీతిలో ఏకంగా తమ కులానికే చెందిన ఆలయ భూములను కబ్జా చేసే చేరింది కాంగ్రెస్ నేతల వ్యవహారం. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడిగా చెప్పుకుంటున్న వ్యక్తే కబ్జాకు పాల్పడటం అందరినీ విస్తుగొలుపుతోంది. వివరాల్లోకి వెళ్తే... తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఏవీనగర్‌లోని సర్వే నెంబర్ 634లోని బీరప్ప ఆలయ భూమి కబ్జాకు గురైంది. తుర్కయంజాల్ మాజీ కౌన్సిలర్ భర్త, పీసీసీ సభ్యుడు కొత్తకుర్మ శివకుమార్ ఆలయ భూమిని కబ్జా చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. కురుమ సంఘం అధ్యక్షుడు వస్పరి బాబయ్య మాట్లాడుతూ నెంబర్ 634లోని బీరప్ప ఆలయానికి వెళ్లే రోడ్డు 40 ఫీట్ల వెడల్పుతో ఉందని, దాన్ని కొత్తకుర్మ శివకుమార్ ఆక్రమించి 30 ఫీట్లకు కుదిరించారని ఆరోపించారు. ఇదే సర్వే నెంబర్‌లో తమ పూర్వీకులకు చెందిన 16 ఎకరాల 35 గుంటల భూమి ఉందని అన్నారు. అందులో కొంత భూమిని అమ్ముకున్నారని, మిగతా భూమిలో బీరప్ప ఆలయం నిర్మించారన్నారు. ఈ ఆలయానికి వెళ్లే మార్గం 40 ఫీట్ల వెడల్పుతో ఉండేదని పేర్కొన్నారు. ఈ రోడ్డులో 80 గజాల స్థలాన్ని శివకుమార్ ఆక్రమించారని బాబయ్య ఆరోపించారు. ఇదే విషయమై కొత్తకుర్మ శివకుమార్‌తో కురుమ సంఘం నేతలు మాట్లాడేందుకు ప్రయత్నిస్తే దురుసుగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను రాష్ట్ర స్థాయి నాయకుడినని, ఏం చేసుకుంటారో చేసుకోండని బెదిరిస్తున్నట్లు తెలిపారు. ఆలయ రోడ్డు కబ్జాపై స్థానిక నాయకులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ నేతల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురు సంఘం ప్రధాన కార్యదర్శి గుండా నరసింహ, డైరెక్టర్లు బొడ్డు కొమరయ్య, గుండా రాజు, బండారి బాబు, సభ్యులు బొడ్డు మల్లేష్, భిక్షపతి, కొత్తకుర్మ కుమార్, బొడ్డు శ్రీనివాస్, గుండా ధనరాజ్, వస్పరి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు



# ఎస్సైగా పదోన్నతి పొందిన హనుమంత్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో ఎఎస్సై గా విధులు నిర్వహిస్తున్న హనుమంత్ రెడ్డి ఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్టార్లు అలంకరించి హనుమంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. జిల్లాలో క్రమశిక్షణతో, అంకిత భావంతో పనిచేసి పదోన్నతి పొందిన హనుమంత్ రెడ్డి కొత్తగా పొందిన బాధ్యతల్లోనూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించాలని తెలిపారు.

# పాములపహాడ్ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

- **ప్రజలు రోగాల బారిన పడకుండా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలి**
- **డ్రై డే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి జ్వర సంబంధమైన సర్వేలను నిర్వహించాలీ**

క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి: నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండలం పరిధిలోని పాములపహాడ్ గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్య అధికారి పుట్టల శ్రీనివాస్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత మందులను, రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేసారు.ఒపీ విభాగం, ల్యాబ్, పేషెంట్ వార్డు మరియు ప్రసూతి గదిని పరిశీలించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాములపహాడ్ వైద్యాధికారి డాక్టర్ సంజయ్ కుమార్, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల, అంటువ్యాధులు, అసంక్రమిత వ్యాధుల పట్ల, దోమల ద్వారా విష జ్వరాలు తదితర రోగాల బారిన ప్రజలు పడే అవకాశం ఉందని, ఆస్పత్రి సిబ్బంది అప్రమత్తంగా అందుబాటులో ఉండి ప్రజలకు సరైన వైద్యం చేయాలని , అదేవిధంగా మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు, డ్రై డే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి జ్వర సంబంధమైన సర్వేలను నిర్వహించాలని సూచించారు. స్కూల్ హెల్త్ ప్రోగ్రాం, యొక్క ప్రాముఖ్యతను తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారి ఏ.సత్యనారాయణ, స్టాఫ్ నర్స్ రాములమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మినారాయణ, ఫార్మసిస్ట్ శ్రీ. వెంకటేశ్వర్లు.



# సూర్యాపేట జిల్లాకు ధర్మ బిక్షం పేరు పెట్టాలి

**ట్యాంక్ బండిపై విగ్రహం పెట్టి ఆశయాలను కొనసాగించాలి**

**రాష్ట్ర సదస్సు కరపత్రాలను ఆవిష్కరణలో పందుల యాదగిరి**

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 20(క్రైమ్ మిర్రర్):** సూర్యాపేట జిల్లాకు ధర్మబిక్షం పేరు పెట్టి ట్యాంకుబండ్ పై విగ్రహం ఏర్పాటు చేసి ఆయన ఆశలను కొనసాగించాలని గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గీత పనివారల సమస్యల పరిష్కరానికి రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కరపత్రాలు ఆవిష్కరించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి ప్రతి గీత కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.నవంబర్ 22న హైదరాబాదులో జరిగే సదస్సులో ప్రతి కార్మికుడు పాల్గొని వారికి జరుగుతున్న సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలన్నారు.ఎక్స్గ్రేషియా బకియిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన శాశ్వత అంగవైకల్యం చెందిన గీత కార్మికునికి 10



లక్షల పెంచాలని కోరారు, గీత వృత్తిదారులకు ప్రతినెల పెన్షన్ 5000 రూపాయలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.కాటమయ్య రక్షణ కవచాలు, మోటార్ సైకిల్ అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో వీరమల్ల యాదయ్య, పాలకూర్ల స్వామి, పెద్దగోని విష్ణు, రాపర్తి బుచ్చయ్య, మాధగోని బాలరాజు,మారగోని స్వామి,బొడిగే యాదయ్య, బద్దం బిక్షం, బత్తిని మల్లేష్, బొంగు బిక్షం, పాలకుర్ల జంగయ్య, నీళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు

# ఆపద సమయాలలో అపన్న హస్తం అందిస్తున్న అన్నం మల్లేష్

**నిరుపేద కుటుంబాలకు ఆసరాగా**

**వర్గబేధాలు లేకుండా కష్టం అన్నవారికి సహాయం....**

**ఆపదలో నేనున్నానంటూ చేయూత మంచి మనసున్న నాయకుడు...... అన్నం మల్లేష్**

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని రాజన్న బావి గ్రామ ప్రజలు వర్షాల కారణంగా గ్రామాలలో రోడ్లన్నీ గుంతలమయంగా గత కొంతకాలంగా గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు పరిస్థితి తెలిసి గ్రామ ప్రజలు దారిన పోవాలంటే ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారు. ఇంకా వాహనదారులైతే చెప్పతరమే లేదు సమస్య తీవ్రతని తెలుసుకున్న అన్నం మల్లేష్ వెంటనే స్పందించిన అయన సుమారు లక్ష రూపాయలు తన సొంత నిధులతో మరమ్మతులు చేయించారు. అంతే కాకుండా గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కొరకు స్తోమత లేని పేదవారికి తన వంతుగా సహాయం అందించి చేయూతనిచ్చాడు అంతేకాకుండా తను చదువుకున్న పాఠశాలకు సీసీ కెమెరాలు అందజేశారు. అలాగే విద్యార్థులకు నోట్ బుక్స్, బూట్లు పంపిణీ



చేశారు. ఇలా అనేక కార్యక్రమాలు చేస్తూ పేదోడి కడుపు నింపుట కోసం తన వంతు సహాయం అందించడమే తనకు సంతృప్తినిస్తుందని నా వంతుగా ప్రతి పేదవారికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల ఐలయ్య యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షుడు,చిల్లర శంకరయ్య యాదవ్,బద్దుల అంజయ్య యాదవ్,బద్దుల పరుశురాం యాదవ్,గంట మల్లేష్ యాదవ్,పచ్చిపాల స్వామి యాదవ్,గుత్త గోపాల్ యాదవ్,చిరగోని యాదగిరి యాదవ్,చిల్లర అంజయ్య, పచ్చిపాల కిష్టయ్య,గంట రమేష్, బద్దుల కొమురయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టి ప్రమాదాలకు కారకులు కావద్దు.



**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** జిల్లాలో రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆరపోయడం వల్ల, వాహనదారులకు ప్రయాణికులకు ఇబ్బందులు కలిగి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.. రైతులు ఎవరు కూడా ధాన్యాన్ని రహదారుల పైన ఆరబోసి, ప్రమాదాలకు కారకులు కాకూడదని ప్రకటనలో తెలిపారు. రోడ్లపై ప్రయాణించే వాహనాదారులు, ధాన్యం రాసులను గమనించకపోవడంతో ప్రమాదాలకు దారితీస్తున్నాయన్నారు. ప్రత్యేకంగా రాత్రి సమయంలో రోడ్లపై ధాన్యాన్ని ఉంచి, రాళ్లు పెట్టడం, నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్పలు కనబడక, వాహనాలు ఢీకొని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఇటువంటి ఘటనలు మానవ ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని, ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయని తెలిపారు. రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఎండబెట్టే సమయాల్లో, రహదారులపై కాకుండా ఇతర సముచిత ప్రదేశాలను ఆరబెట్టుకుంటూ, ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయన రైతులను కోరారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి

**మందమర్రి టౌన్ నవంబర్ 20 క్రైమ్ మిర్రర్:** బీసీ 42 శాతం రిజర్వేషన్లను లేకుండా స్థానిక ఎన్నికలను నిర్వహిస్తే ప్రభుత్వంపై యుద్ధం చేస్తామని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నా రేండ్ల శ్రీనివాస్ గురువారం సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ బీసీ కుల సంఘాలతో మాట్లాడి బీసీలకు న్యాయం గా రావాల్సిన హక్కుల గూర్చి చర్చించడం జరిగిందన్నారు.కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ సవరణ కోసం పార్లమెంట్లో ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణ చేసి 42% రిజర్వేషన్ల కు రాజ్యాంగం బద్దంగా చేయాలని విజ్ఞప్తి చేస్తూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 130 సార్లు రాజ్యాంగ సవరణలు చేశారు అలాగే ఏ ఉద్యమం లేకుండానే అగ్రకులాలకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 103ను ఐదు రోజుల్లో సవరణ చేసి 10% ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం 40 సంవత్సరాలుగా బీసీలకు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమాలు చేస్తున్న బీసీలకు ప్రజాస్వామ్య వాటా ఇవ్వకపోవడం బాధాకరం అని తెలిపారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ ను గుర్తించి 42 శాతం రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి కేంద్ర ప్రభుత్వం బీసీల పక్షాన నిలబడాలని కోరుకుంటున్నాంమన్నారు.లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు సేలంద్ర సత్యనారాయణ, మైనార్టీ నాయకులు ఎండి అబ్బాస్,సగర సంగం జిల్లా అధ్యక్షులు బర్ల సదానందం,పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షుడు చిలగాని సుదర్శన్,నాయకులు ఒజ్జా సాగర్ బాబు,దూడపాక రాజేందర్, శనిగారపు జనార్ధన్,బిసి సమాజ్ నాయకులు వెన్నంపల్లి రవీందర్, అంకం సాగర్, శీలం మహేందర్,డాక్టర్ పోషం,కంది తిరుపతి,నస్పూరి తిరుపతి ,పిల్లి మల్లేష్ ,బర్ల శేఖర్ ,శేఖర్ సార్ బీసీ కుల సంఘాల నాయకులు స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

